క్లుప్తంగా

పెదపాడులో 'ఆడుదాం ఆంధ్ర'



క్రీడాపోటీల్లో పాల్గొన్న వలంటీర్లు

పెదపాడు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ వలంటీర్లు ఆటల పోటీలు నిర్వహించారు. సెక్రటేరియట్ వారీగా పోటీల్లో పాల్గొన్న వారికి శిక్షణ అందించారు. 47 మంది వలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 15ఏళ్ల పైబడిన వారికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం వివరాలు తెలియజేశారు. ఖోఖో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీలు పీఈటీలు పాల్గొని శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవీ రమణ పాల్గొన్నారు.

యోగాసనాల్లో కైకరం విద్యార్థుల ప్రతిభ



యోగాసనాల్లో ప్రతిభచూపిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం ప్రసాదరావు

ఉంగుటూరు: యోగసనాలలో విజయం సాధించిన విద్యార్థులను హెచ్ఎం ప్రసాదరావు అభినందించారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల పోటీలో కైకరం హైస్కూలుకు చెందిన జూనియర్స్ విభాగంలో ఎం. రత్నరాజు ప్రథమ స్థానం, యు.ఆర్.వసంత్ కుమార్, ద్వితీయస్థానం, పి. జస్వంత్ తృతీయ స్థానం సాధించారు. సబ్‌జూనియర్ బాలుర విభాగంలో పి. షణ్ముఖనాగరాజు, ప్రథమ స్థానం సాధించి త్వరలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగాసనాల పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం వివరించారు. విద్యార్థులకు శిక్షణనిచ్చిన విద్యార్థులను జి.నాగ సుధ, పాపాయమ్మను పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు



ధాన్యం కొనుగోలును ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: రైతులకు ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఉమ్మడి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. మండలంలోని కొక్కిరపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ ధాన్యం తేమ శాతం తెలుసుకునే యంత్రాన్ని పరిశీలించారు. రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు చేరవేడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోయేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ మరీదు రెడ్డియ్య, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దెందులూరు: వరి పండించిన రైతు ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లకుండా మోసపోకుండా ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి సరైన సమయంలో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పోతునూరు కోఆపరేటివ్ సొసైటీ చైర్‌పర్సన్ ధూళపాళ రమాదేవి ప్రసాద్ అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం పోతునూరులో సొసైటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సున్నా నరేష్, డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు బత్రాజు సత్యనారాయణ, కొర్నేటిశ్రీను, కడగల రంగారావు, జరజాపు అశోక్‌బాబు నాయకులున్నారు.

ఆటోను ఢీకొన్న కళాశాల బస్సు

దెందులూరు: ఆటోను కళాశాల బస్సు శుక్రవారం ఢీకొన్న ప్రమాదంలో ఓ ప్రయాణికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే గోపన్నపాలెం నుంచి ఏలూరు వైపు వెళ్తున్న ఆటో వేగవరం వద్ద హఠాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న కాలేజీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికుడికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వైద్యచికిత్స నిమిత్తం ఏలూరు వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంపై దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

- ఉత్సాహంగా 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం
- వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలపై విస్తృత ప్రచారం



నిడమర్రు: పెదనింద్రకొలనులో అభివృద్ధి, సంక్షేమ బోర్డు ఆవిష్కరణ



భీమడోలు: గుండుగొలనులో అభివృద్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



ఉంగుటూరు: ఎ.గోకవరంలో అభివృద్ధి ఫ్లెక్సీని ఆవిష్కరించిన నాయకులు



దెందులూరు: సీతంపేటలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమడోలు: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దిన జగన్‌మోహన్‌రెడ్డినే రెండో సారి సీఎంగా చూడాలన్న బలీయమైన ఆకాంక్షల్లో ప్రజల్లో ఉందని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. గుండుగొలను సచివాలయం-2 పరిధిలోని శుక్రవారం సాయంత్రం పల్లెకు పోదాం పురస్కరించుకుని ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలోని సంక్షేమం, అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజల ఖాతాల్లోకి జమ అయిన రూ.38 కోట్ల వివరాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. సచివాలయం పరిధిలో పార్టీ జెండా స్తూపాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీ నత్తా నాగిని, నాయకులు నల్ల శ్రీను, గొటికల మురళీ, అంబటి నాగేంద్రప్రసాద్, ఈవోపీఆర్డీ సుందరి, కార్యనిర్వాహక కార్యదర్శి మురళీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్నని ఆశీర్వదించండి

నిడమర్రు: ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అన్నారు. శుక్రవారం పెదనింద్రకొలను గ్రామ సచివాలయం -1 పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం పైగా నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పెదనింద్రకొలనులో నాలుగున్నరేళ్ల రూ.15 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేశారన్నారు. గ్రామంలోని రెండు గ్రామ సచివాలయాల పరిధిలో ఇప్పటి వరకూ రూ.43 కోట్లు అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి నిధులు విడుదల చేశామన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి గ్రామ అభివృద్ధికి సంబంధించిన బ్రోచర్స్‌ను పార్టీ శ్రేణులు పంపిణీ చేసి, వివరించి రాత్రికి మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు సచివాలయ కన్వీనర్లు వేగేశ్న వెంకట సుబ్బరాజు, పుప్పాల సుబ్బారావు, ఆర్‌బీకే చైర్మన్ అల్లాడ అబ్బులు, వైఎస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, ఎంపీటీసీ చినిమిల్లి శ్రీను, ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు దూసనపూడి సత్యనారాయణ, వేణుగోపాల స్వామి చైర్మన్ కోడే ఆంజనేయులు, మాధవరపు రామకృష్ణ, వేపకాయల కాళి, విప్పర్తి మధు, పెట్ల శేషారావు, దాసరి సురేష్ తదితరులున్నారు.

ప్రతి కుటుంబానికీ న్యాయం చేసిన జగన్‌ని ఆశీర్వదించండి

ఉంగుటూరు: ప్రతి కుటుంబానికి న్యాయం చేసిన జగన్‌ని మరో మారు ఆశ్వీరదించాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు కోరారు. శుక్రవారం ఎ.గోకవరంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మిద్దే సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంగరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు జగన్ అని అన్నారు. సీఎం జగన్‌ని, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మరోసారి ఓటువేసి ఆశీర్వదించాలన్నారు. ఎ.గోకవరంలో నాలుగున్నర ఏళ్లలో రూ.25.87 కోట్లు అభివృద్ధి, సంక్షేమం ద్వారా అందజేశారని తెలిపారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పనితీరును గుర్తించి జగన్‌కు వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరారు. పార్టీ జెండాను, సంక్షేమ పథకాలు బోర్డును మంగరావు ఆవిష్కరించారు. ముందుగా నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పుప్పాల గోపి, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, మండల సచివాలయ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఎంపీటీసీ దేవదాసు విజయనిర్మల, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ రవికిరణ్, కానుబోయిన శ్రీను, ఉపసర్పంచి కొరిపల్లి ఏసు, గ్రామ సచివాలయ కన్వీనర్ కరుటూరి సుజాత పాల్గొన్నారు.

ఇంటింటా విస్తృత ప్రచారం

దెందులూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవసరాన్ని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారని దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు వచ్చే ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్‌ను, ఎమ్మెల్యేగా కొఠారు అబ్బయ్యచౌదరిని గెలిపించాలని పార్టీ శుక్రవారం సీతంపేటలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ పరసా లక్ష్మిసుజాత కనకరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సత్తిరాజు, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ పులవర్తి వరమణి, జిల్లా కార్యదర్శి పులవర్తి సంతోష్ ఆధ్వర్యంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో తొలుత నాయకులతో కలిసి కామిరెడ్డి నాని పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, చల్లామేరీరాజు, సర్పంచులు యలమర్తి రేవతి రామకృష్ణ, బోదుల స్వరూప్, బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, చిలకా వెంకట సుబ్బారావు, కోటే నాగమల్లేశ్వరి కుమార్, మెండెం సంతోష్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గుత్తా ప్రసాద్, పోకల రాంబాబు, సొసైటీ ప్రెసిడెంట్లు పాకలపాటి శ్రీనివాసరావు, కొమ్మిన రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించాలి

దెందులూరు: దెందులూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి, సంక్షేమ పథకాలపై గ్రామగ్రామాన మరింత విస్తృతంగా ప్రతి లబ్ధిదారుడికి తెలియజేయాలని ప్రజాప్రతినిధులు అన్నారు. గ్రామాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్, గొల్ల నాగరాజు, ఎంపీడీఓ భీమరాజు, తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

15న విజయవాడలో ప్రజారక్షణ భేరి సభ

భీమడోలు: బీజేపీ నుంచి దేశాన్ని ప్రజల్ని రక్షించేందుకు ఈనెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు ఆర్.లింగరాజు అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నియోజవర్గంలోని ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని పూళ్ల, కురెళ్లగూడెం, పాతూరు, గుండుగొలను, భీమడోలు గ్రామాల్లో సీపీఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సభకు జిల్లా నాయకులు కట్టా భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కె.అప్పారావు, ఎం.వీర్రాజు గోపి, అప్పారావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

భీమడోలు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు పాఠశాలల్లో ఉత్సాహంగా ఆటల పోటీలను నిర్వహించారు. భీమడోలు-1,3, 4 ప్రాథమిక పాఠశాలల్లోని హెచ్ఎంలు బాలిన సత్యనారాయణ, రెడ్డియ్య, బుల్లి దొరల పర్యవేక్షణలో చిన్నారులకు ఆట పోటీలను నిర్వహించారు. పరుగు పందెం, మ్యూజికల్స్ చైర్లు, బ్యాలెన్స్ ఆఫ్ బుక్, లాంగ్ జంప్, లెమన్స్ స్పూన్, గన్ని బ్యాగ్స్ తదితర ఆటల పోటీల్లో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ నెల 14న చిన్నారులకు బహుమతులను అందిస్తామన్నారు. టీచర్లు జయశ్రీ, లక్ష్మీ నారాయణ, ఎం.శరీన్, మేరీ ప్రసాద్ పాల్గొన్నారు.

కనుల పండువగా శివాలయం సంప్రోక్షణ పూజలు

- స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- భక్తుల విరాళాలు రూ.40 లక్షలతో ఆలయం ఆధునికీకరణ



భీమడోలులో చింతా శ్రీరామచంద్రమూర్తిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు తదితరులు



పూజలందుకున్న భీమేశ్వర స్వామి

భీమడోలు: గ్రామంలోని శివాలయాన్ని ఆధునీకరించేందుకు భక్తులు, దాతల సహకారం మరవలేనిదని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులోని దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని అతిపురాతన దేవాలయం పార్వతీ సమేత భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో దాతలు, భక్తులు రూ.40లక్షల విరాళాలతో ఆలయాన్ని సుందరంగా ఆధునీకీకరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో సంప్రోక్షణ పూజలు కనుల పండువగా నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే వాసుబాబుకు పూర్ణకుంభంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రధాన ఆర్చిని వాసుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజును ఆలయ కమిటీ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించింది. ఆలయాన్ని సర్వహంగులతో ఆధునీకరించేందుకు కృషి చేసిన చింతా శ్రీరామచంద్రమూర్తిని వాసుబాబు అభినందించారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అనంతరం దాతలు, భక్తులకు వారు స్వామి వారి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధ, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల వ్యవసాయ సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ మద్దుల రాజా, వైద్యులు బాలు, నాయకులు రావిపాటి గాంధీ, ప్రత్తి మదన్, కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలకు పుష్కలంగా గోదావరి జలాలు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : పెదవేగి మండలంలో రూ.61 కోట్ల నిధులతో 50 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు పెదవేగి మండల కేంద్రంలో ఉన్న సీతమ్మ చెరువులో 35 ఎకరాల విస్తీర్ణంలో తాగునీటి స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. గోదావరి కాలువ నుంచి పైపులైన్ ద్వారా పెదవేగి సీతమ్మ చెరువుకు తరలించి శుద్ధి చేసిన స్వచ్ఛ మైన తాగు నీటిని మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు సరఫరా చేయనున్నామని అబ్బయ్యచౌదరి అన్నారు. ఎమ్మెల్యే శుక్రవారం ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో కలిసి సీతమ్మ చెరువులో డ్రింకింగ్ వాటర్ స్టోరేజ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. గార్లమడుగు పంచాయతీ సూర్యారావు పేట, న్యాయంపల్లి ప్రాంతాల్లో మినీ వాటర్ స్టోరేజ్‌లు నిర్మించి వాటికి పెదవేగి నుంచి నీటి సరఫరా చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. సూర్యారావు పేటలో నిర్మించే ట్యాంక్ ద్వారా కొన్ని గ్రామాలకు, న్యాయం పల్లిలో నిర్మించే ట్యాంక్ ద్వారా కొన్ని గ్రామాలకు శుద్ధిచేసి నీటిని అందించనున్నామని అబ్బయ్యచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఎస్ఈ, ఏలూరు ఆర్డీవో మాట్లాడుతూ వాటర్ స్టోరేజ్ ద్వారా పెదవేగి మండలంలో 50 వేల మందికి 55 లీటర్ల చొప్పున తాగునీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రాజ్ మనోజ్, మండల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి న్యాయంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం భవనం, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



భీమడోలులో మాట్లాడుతున్న ఎంపీపీ కనమాల రామయ్య. చిత్రంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం మహిళల పాలిట అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున వారిని చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాల అధికారులపై ఉందని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు కనమాల రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని సమస్యలను లేవనెత్తారు. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ హాజయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు గత సమావేశంలో లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై ప్రస్తుత సమావేశంలో చర్చిస్తే దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. మండల పరిషత్ ద్వారా అమలు అవుతున్న వివిధ ఎం.బుక్స్ నమోదు చేసే విషయంలో మండలం జిల్లా స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుందన్నారు. నిధులు విడుదల కాగానే వాటి చెల్లింపులు జరుపుతామన్నారు. 82శాతం గృహనిర్మాణాలు పూర్తవుతున్నాయని తెలిపారు. కోడూరుపాడు సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న భూహక్కు భూరక్ష పథకంలో కొనుగోలు చేసుకున్న భూమికి, పట్టా ఇచ్చిన భూమికి తేడా ఉందని, అధికారులు సరిదిద్దాలన్నారు. ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో మృతి చెందిన వారి వివరాలను ప్రజాప్రతినిధులు తెలియజేస్తే వాటిని తొలగిస్తామన్నారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి చేయాలన్నారు. విద్యుత్ ఏఈ రామస్వామి మాట్లాడుతూ మండల పరిధిలోని 32 జగనన్న లేఅవుట్లలో ఎప్పటి వరకు 25 లేఅవుట్ల విద్యుద్దీకరణ పనులు పూర్తి చేశామన్నారు.ఏపీవో కె.పద్మ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన గ్రామ సభల ద్వారా మండల పరిధిలో రూ.16.40 కోట్ల విలువ గల పనులు గుర్తించామన్నారు.ఎంఈవోలు ఈదుపల్లి శ్రీనివాసరావు, ఏపీఎస్ఎస్ భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ పదో తరగతి తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా భీమడోలు కేంద్రంగా స్కిల్ హబ్ మంజూరయ్యిందని అన్నారు. ఏవో ఉషారాణి మాట్లాడుతూ త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, వైఎస్ ఎంపీపీ డోకల వాసంతి, సొసైటీ అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఎంపీటీసీలు ఎం.జాన్సన్, ఇంజేటి జూనియర్, గంటా శ్రీను, ఆజామ్, సర్పంచులు నీలం శ్రీనివాసరావు, దాయం సుజాత ప్రసాద్, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ఉంగుటూరు: ఆర్మీలో పనిచేస్తూ గతంలో చనిపోయిన గనుమోజు దుర్గాపతాప్ వర్థంతి సందర్భంగా పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. గనుమోజ దుర్గాప్రతాప్ తండ్రి వెంకట రమణ, పిన తండ్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ధరలను అదుపు చేయాలి

పెదవేగి : అధిక ధరలు అదుపు చేయడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డీఎన్వీడీ ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం లక్ష్మీపురంలో ఈనెల 15న విజయవాడలో సీపీఎం నిర్వహిస్తున్న ప్రజారక్షణభేరి బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.


జలజీవన్ మిషన్‌లో రిజర్వాయర్ నిర్మాణం



పెదవేగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాతా రమ్య

పెదవేగి : మండలంలో రూ.కోట్లు వెచ్చించి రహదారులు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని ఎంపీపీ తాతా రమ్య తెలిపారు.శుక్రవారం పెదవేగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పెదవేగిలో జల జీవన్ మిషన్ ద్వారా రూ.61 కోట్లతో తాగునీటి రిజర్వాయర్ నిర్మిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా జెడ్పీ వైస్ చైర్మన్ పి విజయ్‌బాబు పాల్గొని మాట్లాడుతూ మండలంలో అన్ని శాఖల సమన్వయంతో అభివృద్ధిలో ముందున్నామని చెప్పారు. అనంతరం వివిధ రకాల సమస్యలను, ప్రజల అవసరాలను గుర్తించి కొన్ని ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్ చెప్పారు. అగ్రికల్చర్ హార్టీ కల్చర్ అసిస్టెంట్లు ఆర్‌బీకే కేంద్రాలకు పరిమితమై ఫీల్డ్‌కు వెళ్లడం లేదని జెడ్పీ వైస్ చైర్మన్ పి విజయ్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకడిమి ఎంపీటీసీ సభ్యుడు పర్వతనేని చంటి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సింహాద్రి సేవలు అభినందనీయం



భీమడోలులో పదోన్నతి పొందిన సింహాద్రిని సత్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవోలు

భీమడోలు: పదోన్నతి పొందిన సింహాద్రి సేవలు అభినందనీయమని ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. భీమడోలులో శుక్రవారం భీమడోలు ఎంపీడీవో కార్యాలయంలో సీనియస్ అసిస్టెంట్‌గా పని చేసి ఈవోఆర్డీగా పదోన్నతిపై నల్లజర్ల వెళ్లిన సింహాద్రిని ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఆయనను దుశ్శాలువాను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రగతి పథంలో నడిపించి మండలానికి జిల్లాస్థాయిలో గుర్తింపు తీసుకుని వచ్చారన్నారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ప్రజాప్రతినిధులు, గ్రామకార్యదర్శులు ఎస్.ఠాగూర్, ముత్తయ్య, సూర్య, వెంకట్రావు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.